ఆం. ప్ర. వికలాంగుల నెట్‌వర్క్
Network of Persons with disAbility Organisations (NPdO)
Disabled People Organization



# 'వికలాంగుల చట్టం' – 1995

(సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ, సంపూర్ణ భాగస్వామ్యం)

## ప్రాథమికం

I

### సంక్షిప్త శీర్షిక పరిధి ప్రారంభం

1 (1) ఈ చట్టాన్ని వికలాంగుల (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ, సంపూర్ణ భాగస్వామ్యం) చట్టం 1995 గా పిలుస్తారు.

(2) జమ్ము, కాశ్మీరు ప్రాంతం మినహా మిగతా దేశమంతటా ఈ చట్టం వర్తిస్తుంది.

(3) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించిన తేది నుంచి ఈ చట్టం అమలులోనికి వస్తుంది.

### నిర్వచనాలు

2. ఈ చట్టంలో ఏదైనా అవసరమైన సందర్భంలో

(a) 'సముచిత ప్రభుత్వం' అంటే అర్థం

(i) కేంద్ర ప్రభుత్వం లేదా ఏ సంస్థ అయినా పూర్తిగా కాని తగినంతగా కాని ఆ ప్రభుత్వం చేత ఆర్థిక సహాయం పొందుతున్న ఏదైన సంస్థ, లేదా కంటోన్మెంట్ చట్టం 1924 ప్రకారంఏర్పాటయిన కంటోన్మెంటు బోర్డు. 2 ఆఫ్ 1924

(ii) రాష్ట్రప్రభుత్వం పూర్తిగా కాని, తగినంతగా కాని ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా పొందుతున్న సంస్థ, లేదా కంటోన్మెంట్ బోర్డు మినహా ఏదైనా స్థానిక సంస్థ విషయంలో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం.

(iii) కేంద్ర సమన్వయ కమిటీ మరియు కేంద్ర కార్యనిర్వాహక కమిటీ విషయంలో అయితే కేంద్ర ప్రభుత్వం.

(iv) రాష్ట్ర సమన్వయ కమిటీ, మరియు రాష్ట్రకార్య నిర్వాహక కమిటీ విషయంలో అయితే రాష్ట్ర ప్రభుత్వం.

(b) 'అంధత్వం' - ఈ క్రింద తెలిపిన పరిస్థితులకు లోనైన ఏ వ్యక్తి అయినా ఈ పరిధిలోనికి వస్తాడు.

(i) పూర్తిగా చూపు కనిపించక పోవడం లేదా,

(ii) కళ్ళద్దాలు ధరించినప్పటికీ కొంచెం మెరుగ్గా వుండే కంటి చూపు 6/60 లేదా 20/200 (స్నెల్లెన్) మించనట్లయితే, లేదా

(iii) కంటి చూపు పరిధి 20 డిగ్రీలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే

(c) కేంద్ర సమన్వయ కమిటీ అంటే అర్థం సెక్షన్ 3 లోని సబ్ సెక్షన్ (1) క్రింద ఏర్పాటు చేసిన కేంద్ర సమన్వయ కమిటీ.

(d) 'కేంద్ర కార్యనిర్వాహక కమిటీ' అంటే సెక్షన్ 9 లోని సబ్ సెక్షన్ (1) క్రింద ఏర్పాటు చేసిన కేంద్ర కార్యనిర్వాహక కమిటీ.

(e) గర్భస్థ స్థితిలో గాని, పుట్టిన వెంటనే గాని లేదా శిశు పరిణామ దశలో గాని మెదడుకు తగిలే గాయాల మూలంగా యాంత్రిక నాడి వ్యవస్థలో సంభవించే అసాధారణ మార్పుల కారణంగా వ్యక్తిలో కనిపించే అసాధారణ మార్పుల కారణంగా ఆ వ్యక్తి యొక్క ఎదుగుదలను నిరోధించే పరిస్థితిని సెరిబ్రల్ పాల్సి అంటారు.

(f) చీఫ్ కమీషనర్ అంటే అర్థం సెక్షన్ 57 లోని సబ్ సెక్షన్ (1) క్రింద నియమించబడే చీఫ్ కమీషనర్.

(g) కమీషనర్ అంటే అర్థం సెక్షన్ 60 లోని సబ్ సెక్షన్ (1) క్రింద నియమించబడే కమీషనర్.

(h) 'సమర్థ అధికారి' అంటే అర్థం సెక్షన్ 50 క్రింద ఏర్పాటు చేసే అధికారి.

(i) వికలాంగత అంటే అర్థం -

i అంధత్వం

ii తక్కువ కంటి చూపు

iii కుష్టు వ్యాధిగ్రస్తులు - వ్యాధి నయమయిన వారు కూడా

iv వినికిడి లోపం

v కదలిక లేకపోవడం లేదా చలన శక్తికి సంబంధించిన వికలాంగత

vi బుద్ధి మాంద్యం

vii మానసిక రుగ్మత.

(j) యజమాని అంటే అర్థం

i ప్రభుత్వానికి సంబంధించినంత వరకు, ఈ విషయంలో ఒక శాఖ అధిపతి నోటిఫై చేసిన అధికార సంస్థ లేదా అలా నోటిఫై చేసిన సంస్థ, లేనట్టయితే ఆ శాఖ అధిపతి, మరియు

ii ఒక సంస్థకు సంబందించినట్టయితే ఆ సంస్థ ముఖ్య కార్య నిర్వహణ అధికారి.

(k) 'సంస్థ' అంటే - ౧౯౫౬ కంపెనీల చట్టం సెక్షన్ 617 లో నిర్వహించిన విధంగా కేంద్ర, ప్రాంతీయ, రాష్ట్ర ప్రభుత్వాల చట్టం క్రింద ఏర్పాటు చేసిన కార్పోరేషన్ లేదా ప్రభుత్వం లేదా స్థానిక అధికార సంస్థ లేదా ప్రభుత్వ కంపెనీ సొంతంగా లేదా ప్రభుత్వ సహాయంతో లేదా ప్రభుత్వ అధీనంలో పనిచేసే ఒక కార్పోరేషన్. । అఫ్ ౧౯౫౬

(l) 'వినికిడి లోపం' అంటే, సంభాషణల తరంగాల పరిధిలో చెవికి సంబంధించి ౬౦ డెసిబుల్స్ లేదా అంత కంటే ఎక్కువ వినికిడిని కోల్పోవడం.

(m) 'వికలాంగత వున్న వారికోసం సంస్థ' అంటే , వికలాంగత వున్న వారిని చేర్చుకోవడం, వారి పోషణ, రక్షణ, విద్య, శిక్షణ పునరావాసం లేదా ఇతర సేవలను అందించేది.

(n) 'కుష్టువ్యాధి నయమైన వ్యక్తి' అంటే, కుష్టు వ్యాధి నయమైన తర్వాత ఈక్రింది కారణాలతో బాధపడేవ్యక్తి

(i) చేతులు, కాళ్ళు స్పర్శలేకపోవడం, అలాగే కళ్ళకూ కనుపాపలకు స్పర్శ లేకపోవడం, పాక్షిక పక్షపాతం, అయితే ఇవేవీ బయటకు కనిపించేవి కావు.

(ii) బయటకు పాక్షిక పక్షవాతంగా కనిపించినప్పటికి, చేతులు, కాళ్ళల్లో తగినంత కలయిక ఉండి సాధారణంగా జీవన భృతి కోసం నిర్వహించే కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బంది లేకపోవడం.

(iii) ఏదైనా ప్రయోజనకరమైన వృత్తిని చేపట్టడానికి వీలులేనంత తీవ్ర శారీరకవైకల్యం ఏర్పడడం, వయస్సు పెరగడం లాంటివి ఉంటే కుష్టువ్యాధి నయమైన వ్యక్తిగా పరిగణించవలసి ఉంటుంది.

(o) 'చలన శక్తి వైకల్యం' అంటే, ఎముకలు, కీళ్ళు, కండరాల వైకల్యం వల్ల చలనాంగముల కదలిక తగినంతగా లేకపోవడం లేదా ఏరకమైన సెరిబ్రల్ పాల్సి అయినా,

(p) 'వైద్య అధికార సంస్థ' అంటే, సముచిత ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఈ చట్టం ఉద్దేశాల కోసం నిర్దిష్టపరిచిన ఏదైనా ఆసుపత్రి లేదా సంస్థ.

(q) 'మానసిక వికలాంగత' అంటే, బుద్ధిమాంద్యత కాకుండా ఇతర మానసిక అస్వస్థత.

(r) 'బుద్ధిమాంద్యం' అంటే, ఒక వ్యక్తి మానసికంగా అసంపూర్తిగా ఎదగడం లేదా ఎదుగుదల ఆగిపోవడంతో ప్రత్యేకంగా అతి తక్కువ తెలివితేటలు కలిగి ఉండడం.

(s) 'నోటిఫికేషన్' అంటే, అధికార గెజిట్‌లో ప్రచురించిన నోటిఫికేషన్,

(t) 'వికలాంగత గల వ్యక్తి' అంటే, ఒక వ్యక్తి 40 శాతానికి తక్కువ లేకుండా వైకల్యం కలిగి వున్నట్లుగా ఒక వైద్య సంస్థ సర్టిఫికెట్ యివ్వడం.

(u) 'తక్కువ కంటిచూపు కలిగిన వ్యక్తి' అంటే, దృష్టి దోషాన్ని చికిత్సతో సరిచేసిన అనంతరం కూడా ఆ వ్యక్తి దృష్టిలోపం కలిగి ఉండడం. అయితే తగిన సహకార సాధనంతో ఒక లక్ష్యాన్ని నెరవేర్చడానికి లేదా ప్రణాళిక రూపొందించడానికి అవసరమైన దృష్టి శక్తి కలిగి వున్నప్పటికీ తక్కువ కంటి చూపు కలిగిన వ్యక్తిగానే పరిగణించబడుతుంది.

(v) 'నిర్ణయించబడిన' అంటే, ఈ చట్టం క్రింద చేసిన నియమాలద్వారా నిర్ణయించబడినది.

(w) 'పునరావాసం' అంటే, వికలాంగత ఉన్న వ్యక్తులనుపూర్తిగా శారీరక, గ్రాహక, పరిజ్ఞానం, మానసిక, సామాజిక కార్యకలాపాలను నెరవేర్చుకునేందుకు అవసరమైన విధంగా తయారు చేసే క్రమం.

(x) 'ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్సేంజి' అంటే, ఈ క్రింద తెలిపిన తరగతుల వారికి సంబందించిన సమాచారాన్ని సేకరించి, రిజిష్టర్లలో నమోదు చేసి గాని, మరో విదంగా భద్రపరచడానికి గాని ప్రభుత్వం ఏర్పాటు చేసి, నిర్వహించే ఒక ఆఫీసు లేదా స్థానం.

(i) వికలాంగతతో బాధపడే వ్యక్తులలో నుంచి కొందనికి ఉపాధి కల్పించే వారు.

(ii) ఉపాధిని కోరుకునే వికలాంగులు.

(iii) ఉపాధిని కోరుతున్న వికలాంగులను సంబంధిత ఖాళీలలో నియమించడం.

(y) 'రాష్ట్ర సమన్వయ కమిటీ' అంటే, సెక్షన్ ౧౩ లోని సబ్ సెక్షన్ (౧) క్రింద ఏర్పాటు చేయబడిన రాష్ట్ర సమన్వయ కమిటీ.

(z) 'రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ' అంటే, సెక్షన్ ౧౯ లోని సబ్ సెక్షన్(౧) క్రింద ఏర్పాటు చేయబడిన రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ

# కేంద్ర సమన్వయ కమిటీ **II**

## కేంద్రసమన్వయ కమిటీ

3. (1) కేంద్ర సమన్వయ కమిటీని ఒక నోటిఫికేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఈ చట్టం క్రింద తనకు సంక్రమించిన అధికారాలను, విధులను అది నిర్వహిస్తుంది.

(2) కేంద్ర సమన్వయ కమిటీలో...

(a) కేంద్ర ప్రభుత్వ సంక్షేమ శాఖా మంత్రి ఎక్స్ అఫీషియో చైర్ పర్సన్ గా వుంటారు.

(b) కేంద్ర ప్రభుత్వ సంక్షేమ శాఖా ఇన్‌చార్జి, సహాయమంత్రి ఎక్స్ అఫీషియో వైస్ చైర్మన్ గా వుంటారు.

(c) కేంద్ర ప్రభుత్వంలో సంక్షేమ, విద్య, మహిళా శిశు అభివృద్ధి, వ్యయం, సిబ్బంది, శిక్షణ, ప్రజా సమస్యలు, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, పట్టణ వ్యవహారాలు, ఎంప్లాయిమెంటు, సైన్సు సాంకేతిక పరిజ్ఞానం, న్యాయవ్యవహారాలు, ప్రభుత్వ పరిశ్రమల శాఖలకు ఇన్‌ఛార్జిలైన ప్రభుత్వ కార్యదర్శులంతా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు.

(d) చీఫ్ కమీషనర్, ఎక్స్ అఫీషియో సభ్యుడు.

(e) రైల్వేబోర్డు చైర్మన్, ఎక్స్ అఫీషియో సభ్యుడు.

(f) కార్మిక, ఉపాధి - శిక్షణా విభాగం డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫిషియో సభ్యుడు.

(g) కార్మిక, ఉపాధి - శిక్షణా విభాగం డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫిషియో సభ్యుడు.

(h) ముగ్గురు పార్లమెంటు సభ్యులు - వీరిలో ఇద్దరు లోక్‌సభ నుంచి మరొకరు రాజ్యసభ నుంచి ఎన్నికయ్యేవారు.

(i) కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజా ప్రయోజనాలను పరిరక్షించగల ముగ్గురు సభ్యులను కేంద్రప్రభుత్వం నామినేట్ చేస్తుంది.

(j) ఈ క్రింది సంస్థల డైరెక్టర్లు.

(i) దృష్టి వికలాంగుల జాతీయ సంస్థ, డెహ్రాడూన్.

(ii) మానసిక వికలాంగుల జాతీయ సంస్థ, సికింద్రాబాద్

(iii) అంగవైకల్యం గల (ఎముకల) వికలాంగుల జాతీయ సంస్థ, కలకత్తా.

(iv) అలీయవర్ జంగ్ వినికిడి లోపం వికలాంగుల జాతీయ సంస్థ, బొంబాయి.

**ఎక్స్ అఫీషియో సభ్యులు :**

(k) కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వుండేలాగా రొటేషన్ పద్ధతిపైన కేంద్ర ప్రభుత్వం నలుగురు సభ్యులను నామినేట్ చేస్తుంది. రాష్ట్రప్రభుత్వం లేదా కేంద్రపాలిత ప్రాంతం సిఫారసు చేయకపోయినట్లయితే ఈ క్లాజు క్రింద ఎవరినీ నియామకం చేసే వీలులేదు.

(l) వికలాంగుల ప్రయోజనాలకోసం పనిచేసే ప్రభుత్వేతర సంస్థలు, అసోసియేషన్‌లకు ప్రాతినిధ్యం వహించే ఐదు విధాలైన వైకల్యాలకు సంబంధించిన ఐదుగురు వికలాంగులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.

ఈ క్లాజు క్రింద కేంద్ర ప్రభుత్వం, నామినేట్ అయ్యేవారిలో కనీసం ఒక మహిళ, ఎస్.సి. లేదా ఎస్.టి. కి చెందిన వారిని ఒకరిని తప్పక నియమించాలి.

(m) వికలాంగుల సంక్షేమ వ్యవహారాలను చూసే కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఎక్స్ అఫీషియో మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు.

(3) కేంద్ర సమన్వ కమిటీ సభ్యునిగా పార్లమెంటులోని ఏ సభ నుండి ఎన్నికైనప్పటికీ ఆ సభ్యుడు తన పదవిని కోల్పోవలసిన అవసరం లేదు.

**సభ్యుల పదవీకాల పరిమితి**

4. (1) సెక్షన్ 3లోని సబ్ సెక్షన్ 2 పరిధిలోని క్లాజు (V) లేదా క్లాజు (j) క్రింద నామినేట్ చేయబడిన వారి పదవీ కాలం నామినేషన్ జరిగిన నాటి నుంచి మూడేళ్ళు వుంటుంది.

(2) ఎక్స్ అఫీషియో సభ్యుల పదవీకాలం ఏ హోదా మూలంగా అయితే ఆ పదవి వచ్చిందో ఆ హోదాకాలం ముగిసిన వెంటనే యిక్కడ కూడా వారి పదవీకాలం ముగుస్తుంది.

(3) సెక్షన్ 3 సబ్ సెక్షన్ (2) లోని క్లాజు (i) క్లాజు (j) ల క్రింద నామినేట్ చేయబడిన సభ్యులను కేంద్ర ప్రభుత్వం తొలగించ తలచినట్లయితే షోకాజ్ నోటీసుల ద్వారా తగిన సమయం యిచ్చి తొలగించవచ్చు.

(4) సెక్షన్ 3 సబ్ సెక్షన్ (2) లోని క్లాజు (i) క్లాజు (j) ల క్రింద నామినేట్ చేయబడిన సభ్యులు ఎవరైనా కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా ఉత్తరం వ్రాసి రాజీనామా చేయవచ్చును. ఆనాటి నుంచి ఆ పదవి ఖాళీగా ఉంటుంది.

(5) కేంద్ర సమన్వయ కమిటీ సభ్యత్వ పదవులలో ఏదైనా ఖాళీ ఏర్పడినట్టయితే ఆ ఖాళీలో నామినేట్‌చేయబడిన వ్యక్తి తక్కిన పదవీకాలం వరకు మాత్రమే అందులో కొనసాగుతారు.

(6) సెక్షన్ 3 సబ్‌సెక్షన్ (2) లోని క్లాజు (i) క్లాజు (j) ల క్రింద నామినేట్ చేయబడిన వ్యక్తి మళ్ళీ నామినేట్ చేయబడడానికి అర్హుడై వుంటాడు.

(7) సెక్షన్ 3 సబ్‌సెక్షన్ (2) లోని క్లాజు (i) క్లాజు (j) ల క్రింద నామినేట్ చేయబడిన సభ్యులకు కేంద్రం నిర్ణయించిన అలవెన్సులు లభిస్తాయి.

**అనర్హతలు**

5. (1) కేంద్రసమన్వయ కమిటీ లో సభ్యుల నామినేషన్‌కి అనర్హతలు :

(a) ఏ సమయంలోనైనా దివాళాతీసిన వ్యక్తిగా తీర్పు యిచ్చినా లేదా రుణాల చెల్లింపును రద్దు చేయించుకుని వున్నా, లేదా రుణ భారంలో మునిగి మున్నా, లేదా,

(b) స్థిరచిత్తం లేని వారు, అలా అని సముచిత కోర్టు ధృవీకరించి ఉండాలి.

(c) నేరస్తుడిగా శిక్షింపబడి వున్నా లేదా అనైతిక కార్యకలాపాలలో పాత్ర కలిగివున్నాడని కేంద్ర ప్రభుత్వం-అభిప్రాయపడినా, లేదా

(d) ఈ చట్టం క్రింద ఏ సమయంలోనైనా నేరానికి పాల్పడి శిక్షింపబడినా లేదా

(e) ఒక సభ్యుడు తన పదవిని దుర్వినియోగం చేశాడని, సామాన్య ప్రజల ప్రయోజనాలకు అతను విఘాతం కలిగిస్తున్నాడని భావించినా

(2) సభ్యునికి షోకాజ్ నోటీసు యిచ్చి తగిన సమయం యివ్వకుండా ఈ చట్టం క్రింద ఎవరిని కూడా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయరాదు.

(3) సెక్షన్ 4 సబ్ సెక్షన్ (6) లేదా మరో సబ్‌సెక్షన్ (j) లో వున్నదానితో నిమిత్తం లేకుండా తొలగించబడిన సభ్యుడిని మళ్ళీ నామినేట్ చేయడానికి వీలులేదు.

**అనర్హత వల్ల సీట్లు ఖాళీ**

6. సెక్షన్ 5 క్రింద అనర్హతకు గురైన సభ్యుడు రాజీనామా చేసినట్లయితే ఆ సీటు ఖాళీ అవుతుంది.

**కమిటీ సమావేశాలు**

7. కేంద్ర సమన్వయ కమిటీ సభ్యులు కనీసం ఆరు నెలలకొకసారి సమావేశమై కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యకలాపాల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలి.

**కేంద్ర సమన్వయ కమిటీ విధులు**

8. (1) ఈ చట్టంలోని నిబంధనలకు లోబడి కేంద్ర సమన్వయ కమిటీ వైకల్యానికి సంబంధించిన వ్యవహారాలలో జాతీయ స్థాయిలో ప్రముఖంగా పనిచేయడం వికలాంగులైన వ్యక్తుల సమస్యల పరిష్కారానికి సమగ్ర విధానాన్ని రూపొందించడంలో నిరంతరం కృషి చేయడం, దాని విధులు.

(2) ప్రత్యేకంగాను, పైనతెలిపిన నిబంధనల సాధారణతకు భంగం లేకుండాను కేంద్ర సమన్వయ కమిటీ ఈ క్రింద విధులలో ఒక దానిని లేదా అన్నింటిని నిర్వహించవచ్చును.

(a) వైకల్యంగల వ్యక్తులకు సంబంధించిన వ్యవహారాలను చూసే ప్రభుత్వ శాఖలు, ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల కార్యకలాపాలను సమీక్షించడం, సమన్వయ పరచడం.

(b) వైకల్యంగల వారి సమస్యల పరిష్కారానికి జాతీయ విధానం రూపొందించడం.

(c) వైకల్యం గల వారికి సంబంధించిన జాతీయ స్థాయి పథకాలను, ప్రాజెక్టులను రూపొందించడ్వాకి అంతర్జాతీయ సంస్థలు కార్య క్రమాలను విధానాలను రూపకల్పన చేసేందుకు గాను వికలాంగుల సమస్యలను సంబంధిత అధికారుల, అంతర్జాతీయ సంస్థల దృష్టికి తీసుకువెళ్ళాలి.

(d) వికలాంగులపై చేపట్టబోయే ప్రాజెక్టుల ప్రభావం ఎలా వుంటుందోనను అంశాలను దృష్టిలో వుంచుకొని ఆర్థిక సహాయ సంస్థలతో సంప్రతింపులు జరపాలి.

### కమిటీతో నిర్దిష్ట కార్యక్రమాల కొరకు తాత్కాలిక సంభందమున్న వ్యక్తులు

12. (1) ఈ చట్టం క్రింద తన కార్యకలాపాలలో దేనినైనా నిర్వహించే సమయంలో ఎవరైనా ఒక వ్యక్తి సహకారం లేదా సలహాలు అవసరమయినట్లయితే కేంద్రప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కేంద్రకార్యనిర్వాహక కమిటీ ఆ వ్యక్తితో సహకరించి పనిచేయాలి.

(2) సబ్ సెక్షన్ (1) క్రింద ఏదైనా ఒక అవసరం నిమిత్తం కేంద్ర కార్యనిర్వాహక కమిటీతో సహకరించి పనిచేసే వ్యక్తి కేంద్ర కార్య నిర్వాహక కమిటీ చర్చలలో పాల్గొనవచ్చు. అయితే ఆ సమావేశంలో పాల్గొన్నప్పటికీ ఓటు వేసే హక్కు ఉండదు. అలాగే ఇతర కార్యకలాపాలకు సంబంధించి కమిటీ సభ్యుడిగా వుండబోరు.

(3) సబ్ సెక్షన్ (1) క్రింద ఒక వ్యక్తి ఏదైనా ఒక అవసరనిమిత్తం ఆ కమిటీతో కలసి పనిచేసినట్టయితే, ఆ కమిటీతో సమావేశాలకు హాజరుకావడానికి, కమిటీ అప్పగించే యితర పనులకు కేంద్ర ప్రభుత్వం నిర్థేశించిన ప్రకారం ఫీజులు, అలవెన్సులు చెల్లించాలి.

## రాష్ట్ర సమన్వయ కమిటీ

**III**

### రాష్ట్ర సమన్వయ కమిటీ

13. (1) ఈ చట్టం క్రింద సంక్రమించిన అధికారాన్ని వినియోగించడానికి, కేటాయించిన విధిని నిర్వర్తించడానికి గాను ప్రతి ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా సమన్వయ కమిటీని నియమించాలి.

(2) రాష్ట్ర సమన్వయ కమిటీ ఈ క్రింద వారితో వుంటుంది.

(a) రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎక్స్ అఫిషియో ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు.

(b) రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సహాయ మంత్రి వున్నట్లయితే ఆయన వైస్ ఛైర్‌పర్సన్‌గా ఎక్స్‌అఫీషియోగా వ్యవహరిస్తారు.

(c) రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, విద్య, మహిళ - శిశు అభివృద్ధి, వ్యయం, సిబ్బంది శిక్షణ, ప్రజాసమస్యలు, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి, పట్టణ వ్యవహారాలు ఎంప్లాయిమెంట్, సైన్సు, టెక్నాలజీ, ప్రభుత్వ సంస్థలు - ఏ పేరుతో పిలిచినా వీటికి ఇన్‌చార్జిలుగా వ్యవహరించే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.

(d) రాష్ట్ర ప్రభుత్వం అవసరమని భావించినట్లయితే మరే ఇతర శాఖ కార్యదర్శిని అయినా ఎక్స్ అఫీషియో సభ్యునిగా నామినేట్ చేయవచ్చు.

(e) ప్రభుత్వ రంగ పరిశ్రమలు (ఏపేరుతో పిలచినా) బ్యూరో ఛైర్మన్, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా వుంటారు.

(f) వికలాంగుల వ్యవహారాలను చూసే ప్రభుత్వేతర సంస్థలకు, అసోసియేషన్‌లకు ప్రాతినిధ్యం వహించే ఐదుగురు వికలాంగులను సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఈ క్లాజు క్రింద సభ్యులను నియమించేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక మహిళను, ఎస్.సి. ఎస్.టి. లకు చెందిన వారి నొకరిని నియమించవలసి వుంటుంది.

(g) రాష్ట్ర శాసన మండలి నుంచి ముగ్గురిని నియమించాలి. వీరిలో ఇద్దరు ప్రజలు నేరుగా ఎన్నుకొనే శాసనసభ నుంచి, మరొకరు శాసన పరిషత్ వుంటే దాని నుంచి ఎన్నుకోవాలి.

(h) వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం లేదా మరే యితర శాఖ నుంచి (ప్రయోజనం వుంటుందని భావిస్తే గాని ముగ్గురిని రాష్ట్ర ప్రభుత్వం నియమిసుంది. వారు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వారు వ్యహరిస్తారు.

(i) కమీషనర్, ఎక్స్ అఫీషియో సభ్యునిగా వుంటారు.

(j) వికలాంగుల వ్యవహారాలను చూసే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఎక్స్ అఫీషియో సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారు.

(3) ఈ సెక్షన్‌లో వున్న అంశాలతో నిమిత్తం లేకుండా కేంద్రపాలిత ప్రాంతానికి రాష్ట్ర సమన్వయ కమిటీనినియమించే వీలు లేదు. కేంద్ర పాలిత ప్రాంతానికి సంబంధించి రాష్ట్ర సమన్వయ కమిటీ నిర్వహించే వ్యవహారాలను కేంద్ర సమన్వయ కమిటీ నిర్వహిస్తుంది. వ్యక్తులతో కూడిన కమిటీకి గాను అధికారాలన్నింటిని లేదా ఏదైనా అధికారాన్ని అప్పగించవచ్చు.

(e) బహిరంగ ప్రదేశాలు, పనిచేసే చోట్ల, ప్రజా వినియోగ ప్రదేశాలలో, స్కూళ్లు, ఇతర సంస్థలలో వారికి అడ్డంకులు లేని వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

(f) వికలాంగులకు సమానత్వం, వారు పూర్తిగా పాలుపంచుకునేలా రూపొందించిన విధానాలు కార్యక్రమాల క్రమబద్ధీకరణ, విశ్లేషణ.

(g) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన యితర కార్యక్రమాలను నిర్వహించడం.

**కేంద్ర కార్య నిర్వాహక కమిటీ**

౯ (1) ఈ చట్టం క్రింద కేటాయించిన కార్యక్రమాలు నిర్వహించడానికి కేంద్ర కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటుచేయాలి.

(2) కేంద్ర కార్యనిర్వాహక కమిటీలో ఈ క్రింది వారుంటారు.

(a) కేంద్ర ప్రభుత్వ సంక్షేమ మంత్రిత్వశాఖ కార్యదర్శి, ఎక్స్ ఆఫీషియో ఛైర్‌పర్సన్

(b) చీఫ్ కమీషనర్, ఎక్స్ ఆఫీషియో సభ్యుడు.

(c) హెల్త్ సర్వీసెస్ డైరక్టర్ జనరల్, ఎక్స్ ఆఫీషియో సభ్యుడు.

(d) ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ ఆఫీషియో సభ్యుడు.

(e) గ్రామీణ అభివృద్ధి, విద్య, సంక్షేమం, సిబ్బంది సమస్యలు, పెన్షన్, పట్టణ వ్యవహారాలు, ఎంప్లాయిమెంట్, సైన్సు, టెక్నాలజీ కేంద్ర మంత్రిత్వ శాఖలకు ప్రాతినిధ్యం వహించేలాగా జాయింట్ సెక్రటరీ స్థాయికి తగ్గకుండా ఆరుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు కూడా.

(f) కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు ఎక్స్ ఆఫీషియో సభ్యులు.

(g) రైల్వేబోర్డు సలహాదారు (టారిఫ్), ఎక్స్ ఆఫీషియో సభ్యులు.

(h) రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా రొటేషన్ పద్ధతిపైన నలుగురిని కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.

(i) ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడగలడనుకునే ఒక వ్యక్తిని కేంద్రానికి ప్రాతినిధ్యం వహించేలాగ కేంద్రప్రభుత్వం నామినేట్ చేస్తుంది. అయిన సభ్యుడు.

(j) ప్రభుత్వేతర సంస్థలకు, అసోసియేషన్ లకు, ప్రాతినిధ్యం వహించేలాగా ఐదుగురు వికలాంగులనుక్కొక్క విభాగం నుండి ఒక్కొక్కరి చొప్పున కేంద్ర ప్రభుత్వ నామినేట్ చేస్తుంది. వారు సభ్యులు.

ఈ క్లాజు క్రింద నామినేట్ చేసే వారిలో కేంద్ర ప్రభుత్వం కనీసం ఒక మహిళను, అలాగే ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన వారిని ఒకరిని నియమించాలి.

(k) కేంద్ర సంక్షేమ శాఖలో వికలాంగుల వ్యవహారాలను చూసే ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ, ఎక్స్ ఆఫీషియో సభ్య సెక్రటరీ.

(3) సెక్షన్ 2 లోని క్లాజు (i) క్లాజు (j) ల క్రింద నామినేట్ చేయబడిన సభ్యులకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన అలవెన్సులు యిస్తారు.

(4) సెక్షన్ 2 లోని క్లాజు (i) క్లాజు (j) ల క్రింద నామినేట్ చేయబడిన సభ్యులెవరైనా రాజీనామా చేయదలచుకుంటే కేంద్ర ప్రభుత్వానికి స్వదస్తూరీతో రాజీనామా పత్రం సమర్పించాలి. అప్పటి నుంచి ఆ సీటు ఖాళీగా వుంటుంది.

**కేంద్ర కార్యనిర్వాహణ కమిటీ విధులు.**

10. (1) కేంద్ర కార్య నిర్వాహక కమిటీ, కేంద్ర సమన్వయ కమిటీ కార్యనిర్వాహక కమిటీ కేంద్ర సమన్వయ కమిటీ అప్పగించే యితర బాధ్యతలను కూడా నిర్వహించవలసి ఉంటుంది.

(2) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలకు ఆటంకం లేకుండా కార్యనిర్వాహక కమిటీ కేంద్ర సమన్వయ కమిటీ అప్పగించే యితర బాధ్యతలను కూడా నిర్వహించవలసి ఉంటుంది.

**కమిటీ సమావేశాలు.**

11. కేంద్ర కార్యనిర్వాహక కమిటీ కనీసం మూడు మాసాలకు ఒకసారి అయినా సమావేశం కావాలి. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ననుసరించి కార్యకలాపాలను నిర్వహించాలి.

**సభ్యుల సర్వీసు నిబంధనలు**

14. (1) ఈ చట్టం క్రింద మరో విధంగా లేకపోయినట్లయితే సెక్షన్ 13 సబ్ సెక్షన్ (2) క్లాజు (f) క్రింద నామినేట్ చేయబడిన వ్యక్తి, రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడుగా నామినేట్ చేసిన నాటి నుంచి మూడు సంవత్సరాలు పదవిలో వుండవచ్చును.
అలాంటి సభ్యుడు తన నియామకపు గడువు ముగిసినప్పటికీ దానితో నిమిత్తంలేకుండా మరో వ్యక్తిని ఆ స్థానంలో నియమించే వరకు ఆ సభ్యుడు కొనసాగవచ్చు.

(2) ఆ విధంగా నియమించి వున్నట్లయితే ఎక్స్ అఫీషియో సభ్యుని గడువు ముగిసిన వెంటనే ఆయన పదవీకాలం ముగుస్తుంది.

(3) సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (2) క్లాజు (f), క్లాజు (h) ల క్రింద నియమించబడిన సభ్యుడి పదవీ కాలం ముగియకముందే ఏదైనా కారణంచేత రాష్ట్రప్రభుత్వం ఆయనను తొలగించ తలచినట్లయితే షోకాజ్ నోటీసు ద్వారా తగిన సమయం యిచ్చి తొలగించాలి.

(4) సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (2) క్లాజు (f), క్లాజు (h) ల క్రింద నియమించబడిన సభ్యుడు ఏ సమయంలోనైనా రాష్ట్రప్రభుత్వానికి స్వదస్తూరితో వ్రాసి రాజీనామా చేయవచ్చు.

(5) రాష్ట్ర సమన్వయ కమిటీలో తాత్కాలిక ఖాళీ వచ్చినట్లయితే ఆ ఖాళీలో నియమింపబడిన వ్యక్తి పదవీకాలంలో మిగిలివున్న గడువు వరకు మాత్రమే సభ్యుడిగా వుంటారు.

(6) సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (2) క్లాజు (f), క్లాజు (h) ల క్రింద నియమించబడిన వారు మళ్లీ నియామకానికి అర్హులే.

(7) సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (2) క్లాజు (f), క్లాజు (h) ల క్రింద నియమించబడిన వ్యక్తులకు రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన అలవెన్సులు లభిస్తాయి.

**అనర్హతలు**

15. (1) ఈ క్రింద పేర్కొన్న వారెవరూ రాష్ట్ర సమన్వయ కమిటీలో నియామకానికి అర్హులు కారు.

(a) ఏ సమయంలోనైనా ఒక వ్యక్తి దివాలా తీసినట్టుగా కోర్టు తీర్పునిచ్చిన, ఋణాలు చెల్లించనట్లుగా ఉన్నవారు సభ్యులుగా నియామకానికి అనర్హులు.

(b) మానసిక స్పష్టత లేనివారు అని కోర్టు నిర్ధారించినా లేదా,

(c) రాష్ట్రప్రభుత్వ దృష్టిలో అనైతిక కార్యకలాపాలకు పాల్పడినట్లుగా ఉన్నా లేదా శిక్షకు గురై వున్నట్టుగా ఉన్నాలేదా,

(d) ఈ చట్టం క్రింద ఏ సమయంలోనైనా నేరం చేసినట్లు రుజువై శిక్షింపబడి వున్నట్లయితే, లేదా

(e) కేంద్ర సమన్వయ కమిటీలో కొనసాగుతూ, సాధారణ ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ దుర్వినియోగానికి పాల్పడినట్లు కేంద్ర ప్రభుత్వం భావిస్తే ఆ పదవిలో కొనసాగించడానికి అనర్హుడు.

(2) ఈ సెక్షన్ క్రింద ఏ సభ్యుడికైనా షోకాజ్ నోటీసు యిచ్చి తగిన గడువు యివ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఆసభ్యుడిని తొలగిస్తూ ఉత్తర్వు జారీ చేయరాదు.

(3) సెక్షన్ 14 లోని సబ్‌సెక్షన్ (1) లేదా బి సెక్షన్ (6) లో వున్న అంశాలతో నిమిత్తం లేకుండా ఈ క్రింద తొలగింపబడిన సభ్యుడిని మళ్లీ నామినేట్ చేయడానికి వీలులేదు.

16. సెక్షన్ 15 క్రింద పేర్కొన్న అనర్హతల వలన ఏ సభ్యుడినైనా రాష్ట్ర సమన్వయ కమిటీ నుంచి తొలగించినట్లయితే ఆ సభ్యుడు తిరిగి నియామకానికి అర్హుడు తిరిగి నియామకానికి అర్హుడు కాడు.

**సీట్లు ఖాళీగా ఉండటం.**

17. రాష్ట్ర సమన్వయ కమిటీ కనీసం ఆరు నెలలకొకసారి సమావేశం కావాలి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం తన కార్యకలాపాలను నిర్వహించాలి.

**కమిటీ సమావేశాలు, కమిటి విధులు.**

18. (1) ఈ చట్టం లోని నియమ నిబంధనల ననుసరించి రాష్ట్ర సమన్వయ కమిటీ వికలాంగులకు సంబంధించిన వ్యవహారాలపైన ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి పని చేయాలి. అలాగే వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక సమగ్ర విధానంకు రూపకల్పనకు కృషిని కొనసాగించాలి.

(2) ముఖ్యంగా మరియు పైన తెలిపిన విధి సాధారణతకు భంగం లేకుండా రాష్ట్ర సమన్వయ కమిటీ రాష్ట్రంలో ఈ క్రింద తెలిపిన ఏ ఒకటి లేదా అన్ని విధులు నిర్వహించాలి.

(a) వికలాంగుల సమస్యలను, కార్యకలాపాలను చూస్తున్న ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ ప్రభుత్వే సంస్థల కార్య కలాపాల సమీక్ష, సమన్వయం.
(b) వికలాంగుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర విధానాన్ని రూపకల్పన చేయడం
(c) వికలాంగులకు సంబంధించిన విధానాలను, కార్యక్రమాలను, చట్టాలను, ప్రాజెక్టులను రూపొందించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలివ్వడం.
(d) వికలాంగులను దృష్టిలో వుంచుకొని రూపలైన ఏజెన్సీలతో సంప్రదించి, వారు నిధులు అందించే విధానాలను సమీక్షించడం.
(e) బహిరంగ ప్రదేశాలు, పనిచేసే ప్రదేశాలు, ప్రజోపయోగ ప్రాంతాలు, స్కూళ్లు ఇతర సంస్థల స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి.
(f) వికలాంగులకు సమానత్వం, వారు సంపూర్ణ భాగస్వాములు కావడానికి విధానాలను, కార్యక్రమాలను రూపకల్పన చేసి వాటిని పర్యవేక్షించాలి.
(g) రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇతర కార్యకలాపాల నిర్వహణ.

**రాష్ట్ర కార్యవర్గ కమిటీ**

19. (1) ఈ చట్టం క్రింద అప్పగించిన విధుల నిర్వహణకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలి.
(2) రాష్ట్ర కార్యవర్గ కమిటీ లో ఈ క్రింది వారుంటారు.
(a) సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎక్స్ అఫీషియో చైర్‌పర్సన్‌గా ఉంటారు.
(b) కమీషనర్ ఎక్స్ అఫీషియో సభ్యునిగా వుంటారు.
(c) రాష్ట్రప్రభుత్వంలో జాయింట్ సెక్రటరీ హోదాకు తక్కువ వలేని 9 మంది ఆరోగ్యం, ఆర్థిక, గ్రామీణ అభివృద్ధి, విద్య, సంక్షేమం, సిబ్బంది, ప్రజా సమస్యలు, పట్టణ వ్యవహారాలు, ఎంప్లాయిమెంట్ సైన్సు- టెక్నాలజీ శాఖలకు ప్రతినిధులుగా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.
(d) రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రయోజనాలు కాపాడే ఒక వ్యక్తిని ప్రభుత్వ ప్రతినిధిగా నియమిస్తుంది ఆయన సభ్యుడిగా వుంటారు.
(e) వికలాంగుల వ్యవహారాలను చూసే ప్రభుత్వేతర సంస్థలు, అసోసియేషన్‌లకు ప్రాతినిధ్యం వహించే ఐదుగురు వికలాంగులను అంగవైకల్యం గల ఒక్కొక్క గ్రూపు నుంచి ఒక్కొక్కరిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.
ఈ క్లాజు క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఒక మహిళను, ఎస్.సి., ఎస్.టి. ల నుంచి మరొకరిని నియమించాలి.
(f) సంక్షేమ శాఖలో వికలాంగుల వ్యవహారాలను చూసే విభాగం జాయింట్ సెక్రటరీ కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యకార్యదర్శిగా వుంటారు.
(3) సబ్ సెక్షన్ (2) క్లాజు (d) క్లాజు (e) ల క్రింద నియమింపబడే సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అలవెన్సులు లభిస్తాయి.
(4) క్లాజు (d) క్లాజు (e) ల క్రింద నియమింపబడే సభ్యుడు తను రాజీనామా చేయదలచుకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి స్వదస్తూరీ తో రాజీనామా పత్రం సమర్పించాలి. అప్పటి నుంచి ఆ సీటు ఖాళీగా వుంటుంది

**రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ విధులు.**

20. (1) రాష్ట్ర కార్య వర్గ కమిటీ రాష్ట్ర సమన్వయ కమిటీకి కార్య నిర్వాహక సంస్థగా పనిచేస్తుంది. అలాగే ఇది రాష్ట్ర సమన్వయ కమిటీ చేసిన నిర్ణయాలను అమలు చేస్తుంది.
(2) సబ్ సెక్షన్ (1) లో అంశాలకు భంగం కలగకుండా రాష్ట్ర సమన్వయ కమిటీ అప్పగించే బాధ్యతలను రాష్ట్ర కార్యవర్గ కమిటీ నిర్వహిస్తుంది.

**కమిటీ సమావేశాలు.**

21 రాష్ట్ర కార్యవర్గ కమిటీ కనీసం మూడు నెలలకు ఒక సారి సమావేశం కావాలి. ఆ సమావేశాలలో కార్యకలాపాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అవసరాలు, నియమ నిబంధనల ననుసరించి నిర్వహించాలి.

**కమిటీతో నిర్దిష్ట కార్యక్రమాల కొరకు తాత్కాలిక సంబంధముమున్న వ్యక్తులు.**

22. (1) ఈ చట్టం క్రింద ఏ కార్యక్రమం నిర్వహించడంలోనైనా ఎవరి సహాయం లేదా సూచనలు అవసరమైనట్లయితే రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన అవసరాలు, నియమ నిబంధనల మేరకు రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ వారితో సహకరించవచ్చు.

(2) ఏ పని కొసమయినా సబ్ సెక్షన్ (1) క్రింద రాష్ట్ర కార్య వర్గ కమిటీ సహకారంతో పని చేసే వ్యక్తి సంబంధిత పనిని బట్టి రాష్ట్ర కార్యవర్గ కమిటీ సమావేశాలలో పాల్గొనవచ్చును. అయితే ఆ సమావేశంలో ఓటువేసే హక్కు ఉండదు. అలాగే ఇతర పనికోసం జరిగే సమావేశాలకు సభ్యుడిగా కూడా వుండే వీలు లేదు.

(3) సబ్ సెక్షన్ (1) క్రింద ఏ పని నిమిత్తమైనా పైన తెలిపిన కమిటీతో సహకరించి పనిచేసే వ్యక్తికి సమావేశాలకు హాజరు కావడానికి లేదా కమిటీకి సంబంధించిన మరే పనికైనా హాజరు కావడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం ఫీజులు, అలవెన్సులు చెల్లిస్తారు.

ఆదేశాలు చేసే అధికారం

23. ఈ చట్టం క్రింద వివిధ కార్యకలాపాల నిర్వహణలో -

(a) కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా యిచ్చే ఆదేశాలను కేంద్ర సమన్వయ కమిటీ విధిగా సరిగా పాటించాలి.

(b) కేంద్ర సమన్వయ కమిటీ లేదా రాష్ట్ర సమన్వయ కమిటీ వ్రాత పూర్వకంగా యిచ్చే ఆదేశాలను రాష్ట్ర సమన్వయ కమిటీ విధిగా పాటించితీరాలి. కేంద్ర సమన్వయ కమిటీ యిచ్చే ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు భిన్నంగా వున్నట్లయితే ఆ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కోసం కేంద్రానికి వ్రాయాలి.

**ఖాళీలు కార్యకలాపాలకు ఆటంకం కారాదు.**

24. కేవలం ఖాళీలు లేదా కమిటీల ఏర్పాటులో గల లోపాల కారణంగా కేంద్ర, రాష్ట్ర సమన్వయ మరియు నిర్వాహక కమిటీ చర్య లేదా ప్రొసీడింగులను ఆక్షేపించరాదు.

## వైకల్యాల ప్రారంభదశ, నిరోధం IV

**వైకల్యాలు నిరోధించడానికి సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు చేపట్టవలసిన చర్యలు.**

25. వైకల్యాలు సంభవించకుండా, నిరోధించడానికి తగు ఆర్థిక శక్తి సామర్థ్యాలు, అభివృద్ధిని అనుసరించి సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ క్రింది చర్యలను చేపట్టాలి.

(a) వైకల్యాలు సంభవించడానికి సంబంధించిన కారణాలపై పరిశోధనలు విచారణలకు సర్వేలు చేపట్టాలి లేదా చేపట్టేలాగ చూడాలి.

(b) వైకల్యం సంభవించడానికి వివిధ చర్యలను ప్రోత్సహించాలి.

(c) వైకల్యం సంభవించడానికి అత్యధిక అవకాశాలు గలవారిని గుర్తించటానికి గాను; పిల్లందరిని కనీసం ఏడాదికి ఒకసారి అయినా పరీక్షించాలి.

(d) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది శిక్షణకు తగిన సౌకర్యాలు కల్పించాలి.

(e) పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, ఇతర పారిశుధ్యాలపైన సమాచారాన్ని అందరికి అందించి చైతన్య పరిచేందుకు గాను శిబిరాలను నిర్వహించాలి. లేదా నిర్వహణకు ఆర్థికంగా తోడ్పడాలి.

(f) తల్లుల ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లి, శిశువు సంరక్షణకు తగు చర్యలను చేపట్టాలి.

(g) పాఠశాలకు వెళ్లేముందు దశలోను, పాఠశాలకు వెళుతున్న దశలోను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామస్థాయి సేవికలు, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు తెలియజెప్పాలి.

(h) వైకల్యాలకు గల కారణాలను, అనుసరించవలసిన నిరోధక చర్యలను గురించి టెలివిజన్, రేడియో తదితర ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు తెలియ జెప్పాలి

## విద్య V

**సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు వికలాంగులకు ఉచిత విద్య కల్పించాలి.**

26. సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ క్రింది చర్యలు చేపట్టాలి.

(a) వికలాంగులైన బాల బాలికలకు 18 ఏళ్ళు వయస్సు వచ్చేవరకు తగిన విద్యనభ్యసించే వాతావరణం కల్పించి, ఉచిత విద్యను అందించాలి.

(b) మామూలు స్కూళ్లలోనే వికలాంగులైన విద్యార్థులు కూడా కలిసి పోయి చదువుకునేలా వారిని ప్రోత్సహించాలి. అందుకు తగిన వాతావరణం కలుగచేయాలి.

(c) ప్రత్యేక విద్య అవసరమైనపుడు ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగాలలో ప్రత్యేక స్కూళ్లను ఏర్పాటు చేసి వికలాంగులైన పిల్లలు దేశంలో ఏ ప్రాంతంలో వున్నప్పటికీ వారికి అందుబాటులో వుండే విధంగా స్కూళ్లను ఏర్పాటుచేయాలి.

**సముచిత ప్రభుత్వాలు స్థానిక అధికార సంస్థలు అనియత విద్య పథకాలను, కార్యక్రమాలను రూపొందించాలి.**

27. సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు నోటిఫికేశన్ ద్వారా ఈ క్రింది పథకాలను అమలుచేయాలి.

(a) వికలాంగులైన పిల్లలు, 5వ తరగతి వరకు విద్యను పూర్తిచేసి, ఆతరువాత ఫుల్‌టైమ్ చదువును కొనసాగించే అవకాశం లేనివారికి పార్టుటైం క్లాసులను నిర్వహించాలి.

(b) పదహారు సంవత్సరాలు, ఆపైన వయస్సుగల వికలాంగులైవి పిల్లలకు వృత్తివి దైనందిన కార్యక్రమ నిర్వహణకు అవసరమగు చదువుకు ప్రత్యేక పార్టుటైమ్ క్లాసులను నిర్వహించాలి.

(c) గ్రామీణ ప్రాంతాలలో విద్యావంతులను సమీకరించి, వారికి సరైన శిక్షణనిచ్చి విద్యద్వా అనియతవి (నాన్ ఫార్మల్ విద్య) మిగతావారికి అందించడం.

(d) ఓపెన్ స్కూళ్లు, ఓపెన్ యూనివర్శిటీల ద్వారా విద్యను అభ్యసించడం.

(e) ఎలక్ట్రానిక్ మీడియా లేదా ఇతర ప్రచార సాధనాల ద్వారా క్లాసులు నిర్వహించడం, చర్చలు జరపడ

(f) వికలాంగులైన విద్యార్థులందరికీ విద్యను అభ్యసించుటకు అవసరమైన ప్రత్యేక పుస్తకాలు, అవసరమై ఇతర పరికరాలను ఉచితంగా అందించాలి.

**వికలాంగులైన విద్యార్థులకోసం, సిబ్బందికి తగిన శిక్షణ యివ్వడానికి సముచిత ప్రభుత్వాలు టీచర్ల శిక్షణా సంస్థ ఏర్పాటు చేయడం.**

28. వికలాంగులైన విద్యార్థులకు, ఇతర పిల్లలతో సమాన అవకాశాలను కల్పించేందుకు గాను నూతన సహాయ సాధనాలు, బోధనా పరికరాల రూపకల్పన, తయారీలకు అధికార, ప్రభుత్వేతర ఏజెన్సీలు పరిశోధనలు నిర్వహించడానికి సముచిత ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.

29. సముచిత ప్రభుత్వాలు తగినన్ని ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేసి, అంతర్జాతీయ సంస్థలు కూడా టీచర్ల శిక్షణా కార్యక్రమాలు అభివృద్ధి చేసేందుకు సహకరించాలి. ఇందువల్ల సుశిక్షితులైన ఉపాధ్యాయులు ప్రత్యేకస్కూళ్ళు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళద్వారా వికలాంగులైన పిల్లలకు అవసరమైన శిక్షణను అందించడానికి వీలవుతుంది.

**వికలాంగ విద్యార్థులకు రవాణా సౌకర్యాలు, పుస్తకాల సరఫరా తదితరాలతో కూడిన సమగ్ర విద్యాపథకాలను సముచిత ప్రభుత్వాలు రూపొందించాలి.**

30. పైన తెలిపిన నిబంధనలకు భంగం కలగకుండా సముచిత ప్రభుత్వాలు ఒక నోటిఫికేషన్ ద్వారా ఈ క్రింది నిబంధనలు గల సమగ్ర విద్యా పథకాన్ని రూపొందించాలి.

(a) వికలాంగులకు రవాణా సౌకర్యం కల్పించాలి లేదా అందుకు ప్రత్యామ్నాయంగా వారు పాఠశాలలకు హాజరయ్యేందుకు అవసరమైన ఆర్థిక సదుపాయాలను పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులకు అందించాలి.

(b) ఉద్యోగ వృత్తి విద్యా సంబంధమైన సంస్థలలో, కాలేజీలలో, పాఠశాలలో శిక్షణ గడపడానికి భవన నిర్మాణాలకు సంబంధించి వికలాంగులకు ఎలాంటి అవరోధాలులేకుండా చూడాలి.

(c) స్కూళ్లకు హాజరయ్యే వికలాంగ విద్యార్థులకు పుస్తకాలు, నిర్దేశిత దుస్తులను, ఇతర పరికరాలను సరఫరా చేయాలి.

(d) వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలి.

(e) వికలాంగులైన తమ పిల్లలను తగినచోట చేర్పించడం, ఇతర విధంగా సమస్యల పరిష్కారం కోసం వికలాంగులైన పిల్లల తల్లిదండ్రుల సమావేశాన్ని ఒక దానిని ఏర్పాటు చేయాలి.

(f) అంధ విద్యార్థులకు, తక్కువచూపుగల వారికి లెక్కలకు సంబంధించిన ప్రశ్నలను తొలగిస్తూ పరీక్ష విధానంలో తగిన మార్పులు తీసుకురావాలి.

(g) వికలాంగులైన విద్యార్థులు ఒకటే భాషను తీసుకొని చదువుకొనేలా వీరికి వీలైనటువంటి పాఠ్యాంశాలుండే విధంగా పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి.

**దృష్టిలోపం గల విద్యార్థులకు వ్రాత పరికరాలను విద్యా సంస్థలను విద్యా సంస్థలు అందించాలి.**

31. అంధ విద్యార్థుకు, చూపు తక్కువగా వ్న విద్యార్థులకు వ్రాతకు అవసరమైన పరికరాలు విద్యా సంస్థలు అందించాలి. లేదా అందించడానికి దోహదం చేయాలి.

# ఉపాధి VI

**వికలాంగులకు రిజర్వు చేయదగిన పోస్టులను గుర్తించడం.**

32. సముచిత ప్రభుత్వాలు ఈ క్రింది విధులు నిర్వహించాలి.

(a) ఆయా సంస్థలలో వికలాంగులకు రిజర్వుచేయ తగిన పోస్టులను గుర్తించాలి.

(b) మూడేళ్లకు మించని నియమిత కాలిక వ్యవధులలో గుర్తించిన పోస్టులను సమీక్షించాలి. అలా సమీక్షించే సమయంలో సాంకేతికంగా జరిగిన అభివృద్ధి పరిణామాలను పరిగణలోనికి తీసుకోవాలి.

**పోస్టుల రిజర్వేషన్**

33. అర్హతగల వికలాంగులైన నిరుద్యోగులను ప్రతి సంస్థలోను మూడు శాతానికి తక్కువగాకుండా పోస్టులలో నియమించాలి. అయితే ఈ క్రింద పేర్కొన్న వాటి నుంచి బాధపడుతున్న వారికి ఒక్కొక్క శాతం రిజర్వుచేయాలి.

(a) అంధత్వం లేదా చూపు తక్కువ ఉండడం

(b) వినికిడి లోపం

(c) చలనశక్తిలోపం లేదా మస్తిష్క పక్షవాతం

వైకల్యంగల ప్రతి విభాగానికి గుర్తించిన పోస్టులు

ఏశాఖ లేదా సంస్థలో చేయవలసిన పని విధానాన్ని పరిగణనలోనికి తీసుకొని అలాంటి పరిస్థితులు వున్నట్లయితే వాటి నోటిఫికేషన్‌లో నిర్దిష్టంగా పేర్కొనడం ద్వారా సముచిత ప్రభుత్వాలు ఆ సంస్థలను ఈ సెక్షన్‌లోని నిబంధనలనుంచి మినహాయించవచ్చు.

**ప్రత్యేక ఎంప్లాయ్‌మెంటు ఎక్చేంజ్**

34. (1) సముచిత ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఒక నిర్దిష్టమైన తేదీని గడువుగా విధించి అయినా కావలసిన సమాచారాన్ని పొందవచ్చు. ప్రతిసంస్థ యజమాని వికలాంగుల నియామకానికి సంబంధించి లేదా నియమించబోయే ఖాళీలకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని లేదా రిటర్న్‌ను నిబంధనల మేరకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్‌కి అందజేయాలి. అలాంటి విజ్ఞప్తికి ప్రతి సంస్థ స్పందించాలి.

(2) సమాచారం లేదా రిటర్న్ అవసరమైన గడువులను అవసరమైన వివరాలను ఒక పత్రంలో పొందుపరచాలి. నిర్దేశించిన విధంగా వాటిని ఆ పత్రంలో పొందుపరచాలి.

**ఆయా సంస్థల ఆధీనంలో వున్న రికార్డులు లేదా పత్రాలను తనిఖీ చేసే అధికారం.**

35. ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్చేంజి ముందు వ్రాత పూర్వక అధికారం పొందిన ఏ వ్యక్తి అయినా ఆయా సంస్థలోని సంబంధిత రికార్డులు లేదా పత్రాలను పొందవచ్చు. అలాగే రికార్డులు, లేదా పత్రాలు అవసరమైనట్లయితే లేదా వాటిని తనిఖీ చేయదలచుకున్నా సహేతుక సమయంలో ఆయా సంస్థల ఆవరణలో ప్రవేశించవచ్చు. రికార్డులను తనిఖీచేయవచ్చు రికార్డుల కాపీలు తీసుకోవచ్చు లేదా సమాచారం కోసం ఏ విధమైన ప్రశ్నలనైనా అడగవచ్చు.

**పూర్తికాని ఖాళీలను తర్వాత కాలంలోనైనా పూర్తి చేసేందుకు అట్టే పెట్టడం.**

36. సెక్షన్ 33 క్రింద ఖాళీలను పూర్తి చేయవలసిన సంవత్సరంలో గనుక తగిన వికలాంగులులభించక లేదా మరే కారణంచేతనైనా పూరించలేనట్లయితే ఆ ఖాళీని తర్వాత రిక్రూట్ చేయవలసిన సంవత్సరంలోనైనా పూర్తిచేయాలి. ఆ తర్వాత సంవత్సరం కూడా తగిన అర్హతగల వికలాంగులు లభ్యం కానట్లయితే వికలాంగులైన మూడు కేటగిరీలనూ, అటు ఇటు మార్చు చేసి అయినా పూర్తి చేయాలి. అప్పటికీ ఆ సంవత్సరంలో ఆ పోస్టుకు తగిన అభ్యర్థి లభించనట్లయితే ఇతర అభ్యర్థిని ఆ పోస్టు లో నియమించవచ్చు.

ఒక సంస్థలోని ఒక వికలాంగ కేటగిరి క్రింద అవసరమైన, తగిన అభ్యర్థి లభించనట్లయితే ఆ ఉద్యోగ ఖాళీ స్వభావాన్ని అనుసరించి మూడు కేటగిరిలలో పరస్పర మార్పిడి పద్ధతిలో పూర్తి చేయడానికి ముందుగా సముచిత ప్రభుత్వ అనుమతి పొందాలి.

**యజమాని రికార్డులను నిర్వహించాలి.**

37. (1) తన సంస్థలో నియమించబడిన వికలాంగత గల ఉద్యోగికి సంబంధించిన రికార్డులను సముచిత ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతి యజమాని నిర్వహించాలి.

(2) సబ్ సెక్షన్ (1) క్రింద అలాంటి రికార్డులను సంబంధిత ప్రభుత్వ ప్రత్యేక లేదా సాధారణ ఉత్తర్వులు పొందిన అధికారులకు సహేతుకమైన సమయాలలో తనిఖీకోసం సిద్ధంగా వుంచాలి.

**వికలాంగులకు ఉపాధి హామీ పథకాలు.**

38. (i) వికలాంగులైన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించే పథకాలను సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు , నోటిఫికేషన్ ద్వారా రూపొందించాలి. అలాంటి పథకాల ద్వారా ఈ చర్యలు చేపట్టాలి.

(a) వికలాంగులకు శిక్షణ, వారి సంక్షేమం.

(b) వయో పరిమితి సడలింపు

(c) ఎంప్లాయిమెంట్ క్రమబద్ధీకరణ

(d) ఆరోగ్యం, రక్షణ చర్యలతో పాటు వైకల్యానికి తావులేని చోట్లలో వికలాంగులను నియమించాలి.

(e) ఆ పథకాలను వాటి తీరుని నిర్ధారించడంతో పాటు దానికి అయ్యే వ్యయాన్ని ఆయా పథకాలు అమలు జరిపే వారే భరించాలి.

(f) పథకం, నిర్వహణ బాధ్యత వహించడానికి ఒక అధికార యంత్రాంగాన్ని రూపొందించాలి.

**వికలాంగులకు సీట్లను రిజర్వుచేయాలి.**

39. అన్ని ప్రభుత్వం విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న విద్యా సంస్థలు, వికలాంగులకు మూడు శాతానికి తక్కువగాకుండా సీట్లు రిజర్వుచేయాలి.

**పేదరికం నిర్మూలన పథకాలలో రిజర్వేషన్లు.**

40. వికలాంగులకు ప్రయోజనం కలిగించేందుకు గాను పేదరికం నిర్మూలన పథకాలన్నింటిలోను మూడు శాతానికి తక్కువ లేకుండా సంబంధిత ప్రభుత్వాలు స్థానిక అధికార యంత్రాంగాలు రిజర్వుచేయాలి.

**రిజర్వేషన్లు పాటించే యాజమాన్యాలకు ప్రోత్సాహకాలు**

41. ప్రభుత్వ లేదా ప్రయివేటు రంగాలలో ఐదు శాతం ఉద్యోగాలు వికలాంగులకు కల్పించిన యజమానులకు తమ ఆర్థిక శక్తిని, అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని సముచిత ప్రభుత్వాలు, స్థానిక అధికార యంత్రాంగాలు ప్రోత్సాహకాలు యివ్వాలి.

# నిర్దిష్టచర్య VII

**వికలాంగులకు అవసరమైన పరికరాలు ఇతర సహాయం**

42. వికలాంగులకు అవసరమైన సహాయ, పరికరాలను సముచిత ప్రభుత్వాలు నోటిఫికేషన్ ద్వారా అందించాలి.

**కొన్ని పథకాలను నిర్దిష్ట అవసరాల నిమిత్తం భూమి కేటాయింపునకు ప్రాధాన్యం.**

43. వికలాంగులైన వారికి నిర్దిష్ట అవసరాల నిమిత్తం భూమిని రాయితీ పై కేటాయించడానికి వీలుగా పథకాలను సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు నోటిఫికేషన్ ద్వారా రూపొందించాలి. ఈ క్రింది వాటికి రాయితీపై కేటాయించాలి.

(a) ఇల్లు

(b) వ్యాపారం కోసం

(c) ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు.

(d) ప్రత్యేక వినోద కేంద్రాల ఏర్పాటుకు

(e) పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు

(f) వికలాంగుల పరిశ్రమల ఏర్పాటుకు

# వివక్షతా నిర్మూలన VIII

**రవాణలో వివక్షత ఉండరాదు.**

44. రవాణా రంగంలోని సంస్థలు తమ ఆర్థిక పరిమితి, అభివృద్ధికి లోబడి వికలాంగుల ప్రయోజనాల కోసం ఈ క్రింది ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

(a) అలాంటి వ్యక్తులకు రైలు బోగీలు, బస్సులు, నౌకలు, విమానాలు సులువుగా ప్రవేశించడానికి వీలుగా ఉండేలా రూపొందించాలి.

(b) రైలు బోగీలు, నౌకలు, విమానాలు, విశ్రాంతి గదులలో, మరుగుదొడ్లలోకి చక్రాల బండ్ల మీదనే వికలాంగులు వెళ్లడానికి వీలుగా వాటిని ఏర్పాటుచేయాలి.

**రహదారులపైన వివక్షత చూపరాదు**

45. సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు తమ ఆర్థిక పరిమితికి లోబడి ఈ క్రించ చర్యలు తీసుకోవాలి.

(a) దృష్టిలోపం గల వికలాంగుల కోసం బహిరంగంగా రహదారులపైన ఎర్రటి లైట్లతో సహాశ్రవణ సిగ్నల్స్‌ను ఏర్పాటుచేయాలి. చక్రాల బండ్లను ఉపయోగించేవాళ్లు సులువుగా తిరిగేందుకుగాను పేవ్‌మెంట్ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలి.

(b) అంధులు, దృష్టిలోపం వున్నవారు రోడ్లు దాటేందుకు గాను తగిన గుర్తులను ఏర్పాటు చేయాలి.
(c) అంధులు, దృష్టిలోపం గల వారి కోసం రైల్వే ప్లాట్‌ఫారాల చివర్లను వారికి అనుకూలంగా నిర్మించాలి.
(d) వైకల్యానికి సంబంధించిన చిహ్నాలను రూపొందించాలి.
(e) అవసరమైన ప్రదేశాలలో హెచ్చరిక చిహ్నాలు ఏర్పాటుచేయాలి.

**వివక్షతా రహితమైన పరిసరాల రూపకల్పన**

46. సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు తమ ఆర్థిక శక్తివి లోబడి అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని ఈ క్రింది చర్యలు తీసుకోవాలి.
(a) ప్రభుత్వ భవనాలలో ర్యాంకుల ఏర్పాటు
(b) చక్రాలబండ్లను వినియోగించే వారికి వీలుగా మరుగుదొడ్ల ఏర్పాటు
(c) ఎలివేటర్లు, లిఫ్ట్‌లలో బ్రెయిలీ చిహ్నాలు, శ్రవణ చిహ్నాలు.
(d) ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ఆరోగ్య రక్షణ పునరావాస కేంద్రాలలో ర్యాంకుల ఏర్పాటు.

**వివక్షతా రహితమైన ప్రభుత్వ ఉద్యోగాలు.**

47. (1) ఉద్యోగి సర్వీసులో వుండగా వైకల్యం కలిగినట్లయితే ఏ సంస్థకూడా ఆ ఉద్యోగిని తొలగించడం లేదా ర్యాంకు తగ్గించడం కాని చేయరాదు.
(a) ఒకవేళ ఒక ఉద్యోగికి వైకల్యం ఏర్పడి తాను చేస్తున్న ఉద్యోగానికి అర్హుడు గాకపోయినట్లయితే అంతవరకూ వున్న వేతనస్కేలు, సర్వీసు ప్రయోజనాలతో మరో పోస్టుకు బదిలీచేయవచ్చు.
(b) ఆ ఉద్యోగిని మరే పోస్టులో ను సర్దుబాటు చేయలేకపోయినట్లయితే తగిన పోస్టులభించేవరకు లేదా సూపర్ న్యూమరరీ పోస్టులో వుంచడం లేదా పదవీ విరమణ వయసు వచ్చే వరకు (ఏది ముందు అయితే అది) ఆ పోస్టులో వుంచడం చేయవచ్చు.
(2) కేవలం వైకల్యం ప్రాతిపదిక మీద ప్రమోషన్ తిరస్కరించరాదు.
ఏదైనా ఒక సంస్థలో పని విధానానికి సంబంధించి అక్కడి పరిస్థితిని దృష్టిలో వుంచుకుని అలా పరిస్థితులున్నాయని సముచిత ప్రభుత్వం భావించి, ఆ పరిస్థితులను నిర్దిష్టంగా అది విడుదల చేసే నోటిఫికేషన్‌లో పేర్కొనడం ద్వారా ఈ సెక్షన్ లోని నిబంధనలకు మినహాయింపు యివ్వవచ్చు.

# పరిశోధన, మానవ వనరుల అభివృద్ధి IX

**పరిశోధన**

48. సముచిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఉమ్మడిగా పరిశోధనలను ఈ క్రింది అంశాలలో ప్రోత్సహించడం స్పాన్సర్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలి.
(a) వైకల్యం నిరోధం
(b) కమ్యూనిటీ తరహాపునరావాసంతో సహా పునరావాసం.
(c) మానసిక - సామాజిక అంశాలతో సహా వారికి అవసరమైన సహాయ సాధనాలు.
(d) ఉద్యోగాల గుర్తింపు
(e) ఆఫీసులో, ఫ్యాక్టరీలలో అవసరమైన స్థల మార్పులు.

**పరిశోధనలు చేపట్టడానికి వీలుగా యూనివర్సిటీలకు ఆర్థిక ప్రోత్సాహకాలు**

49. పరిశోధన, ప్రత్యే విద్య, పునరావాసం, మానవ శక్తి అభివృద్ధి తదితరాలను చేపట్టడానికి సముచిత ప్రభుత్వాలు, యూనివర్సిటీలు, యితర ఉన్నత విద్యా సంస్థలు, వృత్తివిద్యా సంస్థలు, ప్రభుత్వేతర పరిశోధనా కేంద్రాలు, యితర అలాంటి సంస్థలకు ఆర్థికసహాయం అందించాలి.

# వికలాంగుల కోసం సంస్థల గుర్తింపు X

**సమర్థ అధికారి.**

50. ఈ చట్టం కోసం సమర్థ అధికారి సరిపడతాడని భావించినట్టయితే రాష్ట్ర ప్రభుత్వం ఏ అధికారి నైనా నియమించవచ్చు.

**రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లేకుండా ఏ వ్యక్తి లేదా సంస్థ వికలాంగులకోసం ఎలాంటి సంస్థను నిర్వహించరాదు.**

51. ఈచట్టం ఇతర విధంగా నిబంధిస్తే సమర్థ అధికారి జారీ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లేకుండా ఏ వ్యక్తి వికలాంగుల కోసం ఎలాంటి సంస్థను నిర్వహించరాదు.
ఈ చట్టం అమలులోకి వచ్చే ముందుగానే వికలాంగుల కోసం ఎవరైనా ఒక సంస్థనునిర్వహించాలని భావించినట్లయితే ఈ సెక్షన్ క్రింద సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసి వుండి అనుమతి వచ్చేలోపు ఆరు నెలల పాటు సంస్థను నిర్వహించవచ్చు.

**రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్.**

52. (1) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నిమిత్తం దాఖలు చేసే ప్రతీ దరఖాస్తును రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నమూనాలోనే తయారుచేసి సమర్థ అధికారికి అందజేయాలి.
(2) సబ్‌సెక్షన్ (1) ప్రకారం సంబంధిత అధికారి దరఖాస్తు ఫారంలోని అంశాలను పరిశీలించాలి. దరఖాస్తు ఫారం ఈ చట్టం ప్రకారం కావలసిన. సమాచారంతో సంతృప్తికరంగా వుంటే, నిర్దేశించిన నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలి. సమర్థ అధికారి దరఖాస్తులోని అంశాలకు సంతృప్తి చెందక పోతే సర్టిఫికెట్ మంజూరుకై తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారి చేయవచ్చు.
అయితే సమర్థ అధికారి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు చేయడాన్ని తిరస్కరించడానికి ముందు దరఖాస్తుదార్పుకి చెప్పకునే అవకాశం ఇవ్వాలి. దరఖాస్తు తిరస్కరిస్తూ దరఖాస్తు దారునికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలోనే ఆ విషయాన్ని తెలియచేయాలి.
(3) సబ్‌సెక్షన్ (2) ప్రకారం రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సదుపాయాలు కల్పిస్తానని, ప్రమాణాలు కొనసాగిస్తానని, ఆ సంస్థ దరఖాస్తు చేయకుంటే, ఏ విధమైన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కూడా మంజూరు చేయరాదు.
(4) ఈ సెక్షన్ క్రింద మంజూరు చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ -
సెక్షన్ 53 క్రింద రద్దు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధి వరకు అమలులో వుంటుంది.
(a) ఎప్పటికప్పుడు నిర్దేశిత కాలం ప్రకారం రెన్యువల్ చేసుకోవాలి.
(b) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు, నిబంధనలకు లోబడివుండాలి.
(5) రిజిస్ట్రేషన్ రెనువల్ కోసం దాఖలు చేసే దరఖాస్తుఫారం కాలపరిమితికి కనీసం 60 రోజుల ముందు అందజేయాలి.
(6) సంస్థలో ప్రముఖంగా కనిపించే విధంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రదర్శించాలి.

**రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రద్దు**

53. (1) సెక్షన్ 52 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మంజూరు చేసినట్టు సమర్థ అధికారికి సరైన కారణంతో నమ్మకం కలిగితే, సర్టిఫికెట్ రద్దు
(a) రిజిస్ట్రేషన్ నిమిత్తం లేదా రెన్యువల్ నిమిత్తం దరఖాస్తు చేసిన ఎటువంటి దరఖాస్తుఫారంలో నైనా ప్రకటించిన అంశాలు, సమాచారం నిజంకాదని లేదా తప్పని తెలిసినప్పుడు.
(b) సర్టిఫికేట్ మంజూరు సందర్భంగా విధించిన నిబంధనలు లేదా చట్టాన్ని ఉల్లంఘించినప్పుడు అయితే విచారణ, అనంతరం ఆ విషయాలు రుజువు అయిన తర్వాతనే రద్దు చేయాలి.
అంతే కాకుండా రిజిస్ట్రేషన్ ఎందుకు రద్దుచేయకూడదో అడుగుతూ షోకాజ్ నోటీసు జారీ చేయడం ద్వారా దరఖాస్తుదారునికి తగిన అవకాశం ఇచ్చిన తర్వాతనే రద్దుచేయాలి.
(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం ఏదైనా సంస్థకు మంజూరు చేసిన రిజిస్ట్రేషన్ రద్దుచేయవచ్చు. రద్దుచేసిన ఆ సంస్థ కార్యకలాపాలను నిలిపివేయాలి.
అంతే కాకుండా సెక్షన్ 54 క్రింద రిజిస్ట్రేషన్ రద్దు అప్పీలు చేసుకున్నా సంస్థ కార్యకలాపాలను రద్దుచేయాలి. అయితే
(a) అప్పీల్ చేసుకోవడానికి నిర్దేశించిన కాల పరిమితిలోగా అప్పీల్ చేసుకోకుండా వుండాలి లేదా
(b) సకాలంలో అప్పీల్ చేసుకొన్న పక్షంలో రద్దు ఉత్తర్వులను, అప్పీల్‌చేసుకొన్నతేదీ నుంచి నిలిపివేయాలి.

(3) ఒక సంస్థకు సంబంధించి సర్టిఫికెట్ రద్దుచేసే పక్షంలో సమర్థ అధికారి, అటువంటి సంస్థలో ఆశ్రయం పొందుచున్న వైకల్యం గల ఏ వ్యక్తినైనా రద్దుచేసిన తేదీ నుంచి క్రింది విధంగా సూచించవచ్చు.

(a) ఆమె లేదా అతని తల్లిదండ్రులు, భార్య లేదా భర్త, చట్టబద్దమైన సంరక్షకునికి సంరక్షణ అప్పగించవచ్చు లేదా

(b) సమర్థ అధికారి సూచించిన ఏదైనా ఇతర సంస్థకు బదిలీ చేయవచ్చు.

(4) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగిన ఏ సంస్థకు సంబంధించిన సర్టిఫికెట్ అయినా, సెక్షన్ ప్రకారం రద్దుఅయిన పక్షంలో, ఆ సర్టిఫికెట్‌ను సమర్థ అధికారికి అప్పగించాలి.

54. (1) రిజిస్ట్రేషన్ మంజూరు చేయడంలో లేదా రద్దు చేయడంలో సమర్థ అధికారి ఉత్తర్వు వల్ల ఎవరైనా అన్యాయానికి గురయితే వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆ ఉత్తర్వులపై ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవచ్చు.

(2) ఆ అప్పీలు పై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులే ఆఖరి తీర్పు.

**రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు చట్టం వర్తించదు.**

55. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వైకల్యం గల వ్యక్తుల కోసం నిర్వహించే సంస్థలకు ఈ చాప్టర్‌లోని అంశాలేవి వర్తించవు.

# తీవ్ర వికలాంగత వారి కోసం పనిచేసే సంస్థలు XI

**తీవ్ర వైకల్యంతో బాధపడే వ్యక్తుల కోసం పనిచేసే సంస్థలు**

56. (1) సముచిత ప్రభుత్వం తాను తగిన ప్రదేశాలుగా భావించిన చోట్ల తీవ్ర వైకల్యంతో బాధపడే వారికోసం సంస్థలు ఏర్పాటుచేసి నిర్వహించవచ్చు.

(2) సబ్‌సెక్షన్ (1) క్రింద ఏర్పాటుచేసిన సంస్థ కాకుండా ఏదైనా ఇతర సంస్థ, తీవ్ర వైకల్యంతో బాధపడేవారికోసం పునరావాసం కల్పించగలదని సముచిత ప్రభుత్వం అభిప్రాయపడితే, ఆ సంస్థను ఈ చట్టం క్రింద గుర్తించవచ్చు.

అయితే ఈ సంస్థ ఈ చట్టం క్రింద పేర్కొన్న నిబంధనలు, అవసరాలకు అనుగుణంగా ఉన్నప్పుడు మాత్రమే దానికి గుర్తింపులభిస్తుంది.

(3) సబ్ సెక్షన్ (1) ప్రకారం ఏర్పాటుచేసిన ప్రతి సంస్థను సముచిత ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల కనుగుణంగానే నిర్వహించాలి.

(4) తీవ్రవైకల్యం అంటే 80 శాతం వైకల్యం లేదా పూర్తిగా ఒక అవయం లేదా అంతకు మించి వైకల్యం కలిగిన వారి ప్రయోజనం.

# చీఫ్ కమీషనర్ మరియు కమీషనర్ XII

**చీఫ్ కమీషనర్ నియామకం**

57. (1) వైకల్యంగల వారిని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఒక చీఫ్ కమీషనర్ ను నియమించవచ్చు.

(2) సంబంధిత పునరావాస పనులతో అనుబంధం లేదా పరిజ్ఞానం లేనివారు చీఫ్ కమీషనరుగా నియామకానికి అనర్హులు.

(3) చీఫ్ కమీషనరు యొక్క జీతం, అలవెన్సులు, ఇతర నియమ నిబంధనలు (పెన్షన్, గ్రాట్యుటీ, ఇతర పదవీ విరమణ సదుపాయాలతో సహా ) కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

(4) చీఫ్ కమీషనర్‌కు విధి నిర్వహణలో సహాయపడే అవసరమైన అన్ని తరగతుల అధికారులు, ఇతర సిబ్బంది కేటగిరీల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్దేశిస్తుంది. ఇందుకు తగిన వారిగా భావించిన సిబ్బందినే ప్రభుత్వం నియమిస్తుంది.

(5) చీఫ్ కమీషనర్ ఏర్పాటు చేసిన అధికారులు, ఉద్యోగులు తమ విధులను చీఫ్ కమీషనర్ పర్యవేక్షణలో నిర్వహించాలి.

(6) ఆయా అధికారులు, ఉద్యోగులకు చీఫ్ కమీషనర్ కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనల ప్రకారం జీతాలు, అలవెన్సులు, ఇతర నియమ నిబంధనలు అమలు చేస్తారు.

౫౮. (i) చీఫ్ కమీషనర్ విధులు.

(a) కమీషనర్ల పనులను సమన్వయపరచాలి.

(b) కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల వినియోగాన్ని పర్యవేక్షించాలి.

(c) వైకల్యంతో వున్నవారి హక్కులు, సదుపాయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

(d) ప్రభుత్వం నిర్ణయించిన సమయం ప్రకారం చట్టం అమలు గురించి కేంద్ర ప్రభుత్వా నివేదికలు పంపాలి.

**హక్కుల ఉల్లంఘన విషయమై వచ్చే ఫిర్యాదుల పై విచారణ.**

౫౯. (i) సెక్షన్ ౫౮ కు భంగం కలగని రీతిలో చీఫ్ కమీషనర్ సొంతంగా కానీ లేదా ఎవరైనా ఆరోప చేసినపుడు కానీ ఈ క్రింది అంశాల విషయంలో విచారణ జరపాలి.

(a) వికలాంగుల హక్కులకు భంగం కలిగినపుడు

(b) వికలాంగుల సంక్షేమం, హక్కుల రక్షణ సంబంధించి సముచిత ప్రభుత్వ, స్థానిక స జారీ చేసిన కార్య నిర్వాహక ఉత్తర్వులు, నిబంధనలు, నియమాలు, బైలాస్, చట్టాన్ని అ చేయనపుడు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

**వికలాంగులకు సంబంధించి కమీషనరు నియామకం.**

౬౦. (i) వికలాంగులు చట్టానికి సంబంధించి ప్రతీ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా కమీషనరును నియామకం చేయవచ్చు.

(౨) సంబంధిత పునరావాస కార్యక్రమాల అమలు విషయంలో ప్రత్యేక అనుభం కానీ లేదా స్వీయ అనుభ కానీ లేకపోతే కమీషనరుగా నియమితులు కావడానికి అనర్హులవుతారు.

(౩) రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కమీషనర్లకు జీతం, అలవెన్సుల చెల్లింపు, ఇతర సర్వీసు నిబంధనలు (పెన్షన్, గ్రాట్యుటీ మరియు ఇతర పదవీవిరమణ సదుపాయాలతో సహా ) వర్తిస్తా

(4) కమీషనర్లు తమ విధుల నిర్వహణలో సహాయపడటానికి అవసరమైన వివిధ కేటగిరుల అధికార ఇతర ఉద్యోగుల కేటగిరీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. అందుకు తగిన వారుగా ప్రభుత్వం భావించిన వారిని నియమిస్తుంది.

(౫) కమీషనర్లకు సహాయపడేందుకు నియమించిన అధికారులు, ఉద్యోగులు తమ విధులను కమీష పర్యవేక్షణలో నిర్వహించాలి.

(౬) కమీషనర్లకు సహాయపడేందుకు నియమించిన అధికారులు, ఉద్యోగుల జీతాలు, అలవెన్సులు మరి ఇతర సర్వీసు నిబంధనలను రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన విధంగా అమలు చేస్తారు.

**కమీషనర్ల అధికారాలు**

౬౧. రాష్ట్ర పరిధిలోని కమీషనరు

(a) వికలాంగుల ప్రయోజనానికి సంబంధించిన పథకాలు, కార్యక్రమాలను అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వ విభాగాలను సమన్వయ పరుస్తారు.

(b) రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసే నిధుల వినియోగాన్ని పర్యవేక్షిస్తారు.

(c) వికలాంగుల ప్రయోజనాల కోసం లభ్యపరచిన హక్కులు, సదుపాయాల రక్షణకు తగిన చర్యలు తీసుకొంటారు.

(d) రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం చట్టం అమలు గురించి నిర్దేశించిన నమూనాలో రాష్ట్రప్రభుత్వానికి నివేదిక పంపాలి. నివేదిక నకలును చీఫ్ కమీషనర్‌కు పంపుతారు.

౬౨. సెక్షన్ ౬౧ లోని నిబంధనలకు భంగం వాటిల్లకుండా కమీషనర్లు సొంతంగా కాని లేదా ఇతర ఫిర్యాదులపై క ఈ క్రింది విషయాలలో విచారణ జరపవచ్చు.

(a) వికలాంగుల హక్కులను అణచివేసినపుడు

(b) వికలాంగుల సంక్షేమం, హక్కుల రక్షణకు సంబంధించి, సముచిత ప్రభుత్వం, స్థానిక సంస్థ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులు, నిబంధనలు, నియమాలు, బైలాస్, చట్టాన్ని అమ చేయనపుడు మరియు సముచిత అధికారుల ద్వారా చర్య తీసుకోవాలి.

**అధికారులకు సివిల్ కోర్టు తరహా కొన్ని అధికారాలు ఉంటాయి.**

౬౩. (i) చీఫ్ కమీషనర్ మరియు కమీషనర్లకు ఈ క్రింద తెలిపే అంశాల విషయంలో సివిల్ ప్రొసీజర్ కో ౧౯౦౮ ప్రకారం ఒక సివిల్ కోర్టు తరహా అధికారాలు వుంటాయి.

(a) సాక్షులు హాజరయ్యేందుకు సమన్లు జారీ చేయవచ్చు, అందుకోసం ఒత్తిడి తీసుకురావచ్చు.

(b) ఏదైన పత్రం పరిశోధించే విషయంలో మరియు తయారు చేసే విషయంలో రికార్డును సమీకరించు కోవడానికి.

(c) ఏదైనా కోర్టునుంచిగాని, లేదా ఏదైనా ఆఫీసునుంచిగానీ, పబ్లిక్ రికార్డును పొందే అధికారం ఉంది.

(d) అఫిడవిట్ సాక్ష్యం తీసుకొనే అధికారం ఉంది.

(e) సాక్షులను విచారించడానికి లేదా డాక్యుమెంట్లు పరిశీలించడానికి కమీషన్ వేసే అధికారం కూడా ఉంది.

(2) ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 193 మరియు 228 ప్రకారం కార్యకలాపాలన్నీ కోర్టు తరహాలోనే చీఫ్ కమీషనర్ మరియు కమీషనర్ ముందుంచాలి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 లోని సెక్షన్ 195 మరియు చాప్టర్ 26 ప్రకారం కమీషనర్, సమర్థ అధికారి కోర్టు నిర్వహిస్తున్నట్లుగానే భావించాలి.

**కమీషనర్లు వార్షిక నివేదిక తయారు చేయాలి.**

64\. (1) చీఫ్ కమీషనర్ కేంద్ర ప్రభుత్వం సూచించిన గడువు ప్రకారం, నిర్ణీత ఫారం ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరం, గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్‌తో కూడిన పూర్తి వివరాలతో వార్షిక నివేదికను తయారు చేసి, ఒక కాపీని కేంద్ర ప్రభుత్వానికి పంపాలి.

(2) కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి అమలు చేసిన కార్యక్రమాలను, సూచనలు, ఇప్పటివరకు తీసుకొన్న చర్యలు ప్రతిపాదించిన సూచనలు ఇతరత్ర అంశాలతో కేంద్ర ప్రభుత్వం ఆ వార్షిక నివేదికను పార్లమెంటులోని రెండు సభల ముందుంచుతుంది.

65\. (1) కమీషనర్లు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన వ్యవధిలో, నిర్దిష్టఫారం ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరం, గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్ ఇతరత్ర పూర్తి వివరాలతో వార్షిక నివేదిక తయారుచేసి ఒక కాపీని ప్రభుత్వానికి పంపాలి.

(2) రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అమలు చేసిన కార్యక్రమాలను, సూచనలు, ఇప్పటివరకు తీసుకొన్న చర్యలు, ప్రతిపాదించిన సూచనలు ఇతరత్ర అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆ వార్షిక నివేదికను రాష్ట్ర శాసన సభల ముందుంచాలి.

# సామాజిక భద్రత XIII

**సముచిత ప్రభుత్వం స్థానిక సంస్థలు పునరావాస చర్యలు చేపట్టాలి.**

66\. (1) సముచిత ప్రభుత్వం, స్థానిక సంస్థలు తమ ఆర్థిక స్థితికి లోబడి వికలాంగుల అభివృద్ధి, పునరావాస పనులు చేపట్టాలి. ఆ పనులు చేయించాలి.

(2) సబ్ సెక్షన్ (1) ప్రయోజనం నిమిత్తం సముచిత ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలకు ఆర్థిక సహాయం అందించాలి.

(3) సముచిత ప్రభుత్వం, స్థానిక సంస్థలు, పునరావాస పథకాలు రూపొందించే సమయంలో వికలాంగుల కోసం పనిచేసే ప్రభుత్వేతర సంస్థలను సంప్రదించాలి.

**వికలాంగులైన ఉద్యోగులకు బీమా పథకం**

67\. (1) వికలాంగులైన ఉద్యోగుల ప్రయోజనాల కోసం సముచిత ప్రభుత్వం బీమాపథకం తయారుచేసిన నోటిఫికేషన్ జారీ చేయాలి.

(2) ఈ సెక్షన్‌లో పేర్కొన్నదానితో నిమిత్తంలేకుండా సముచిత ప్రభుత్వం వికలాంగులైన ఉద్యోగుల కోసం బీమాపథకానికి బదులు ప్రత్యామ్నాయ భద్రతా పథకం తయారు చేయవచ్చు.

68\. సముచిత ప్రభుత్వం తమ ఆర్థిక స్థితిని బట్టి స్పెషల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలలో నిరుద్యోగులుగా నమోదయి, రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎటువంటి ఆదాయం లభించని వికలాంగులకు నిరుద్యోగ భృతి చెల్లించే విధంగా ఒక పథకాన్ని రూపొందిస్తూ నోటిఫికేషన్ జారీచేయాలి.

# ఇతర అంశాలు XIV

69\. వికలాంగులకు సంబంధించిన ప్రయోజనాలను ఎవరైనా దుర్వినియోగం చేసినా, చేయాలని ప్రయత్నించినా రెండు సంవత్సరాల జైలు లేదా 20 వేల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చును.

**48 ఆఫ్ 1860 చీఫ్‌కమీషనర్, ఇతర ఉద్యోగులు కూడా ప్రజా సేవకులు.**

70. ఇండియన్ పీనల్ కోడ్, సెక్షన్ 21 ప్రకారం చీఫ్ కమీషనర్, కమీషనర్లు, అధికారులు, ఇతర ఉద్యోగులు ప్రజా సేవకులు (పబ్లిక్ సర్వెంట్స్) గా పరిగణించబడతారు.

**మంచి ఉద్దేశ్యంతో పనిచేసే వారికి రక్షణ**

71. ఈ చట్టం నిర్దేశించిన ప్రకారం, నియమనిబంధనల ప్రకారం మంచి ఉద్దేశంతో చేసే కార్యక్రమాల విషయ కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ అధికారుల పై కేసు దాఖలు చేయడం, విచా జరపడం లేదా న్యాయపరమైన చర్యలు తీసుకొనే అవకాశం కానీ అధికారం కానీ లేదు.

72. ఈ చట్టంలో నియమనిబంధనలు ప్రస్తుతం వికలాంగుల ప్రయోజనాలకోసం తయారుచేసే ఇతర చట్టా లేదా నియమాలకు అదనంగా భావించాలేకాని ఈ చట్టంలోని అంశాలు, నియమాలలో తొలగించేదిగా భావించకూడదు.

73. (1) ఈ చట్టంలోని నిబంధనల అమలుకోసం సముచిత ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం ద్వా నియమాలు రూపొందించవచ్చు.

(2) మునుపటి సాధారణ అధికారాలకు భిన్నంకాని విధంగా ఈ క్రింద పేర్కొన్న అంశాలన్నింటికి లేదా ఏదైన ఒక అంశానికి నిబంధనలు చేయవచ్చు. అవేవంటే -

(a) రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వ విధానం సెక్షన్ 3 లోని సబ్ సెక్షన్ (2) క్లాజ్ 3 ప్రకార వుండాలి.

(b) సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (7) ప్రకారం ఆ సభ్యులు అలవెన్సులు తీసుకోవాలి.

(c) విధుల నిర్వహణ విషయంలో కేంద్ర సమన్వయ కమిటీ అవలంబించే విధానాలు సెక్షన్ -7 ప్రకారం వుండాలి.

(d) కేంద్ర సమన్వయ కమిటీ నిర్వహించే ఇతర పనులు సెక్షన్ 8, సబ్ సెక్షన్ (2) క్లాజ్ (h) ప్రకారం వుండాలి.

(e) సెక్షన్ 9 లోని సబ్ సెక్షన్ (2) క్లాజ్ (h) ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర పాలిత ప్రభుత్వ విధానం వుండాలి.

(f) సెక్షన్ 9 లోని సబ్ సెక్షన్ (3) ప్రకారం సభ్యులు అలవెన్సులు తీసుకోవాలి.

(g) కేంద్ర కార్యనిర్వాహక కమిటీ పనులు నిర్వహించడానికి అవలంబించే నియమాలు సెక్షన్ 11 ప్రకారం వుండాలి.

(h) ఒక వ్యక్తి సహాయం అందించడానికి అనుసరించే విధానం సెక్షన్ 12 లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వుండాలి.

(i) కేంద్ర కమిటీకి సహకారిగా వుండే వ్యక్తి సెక్షన్ 12 లోని సబ్ సెక్షన్ (3) ప్రకారమే ఫీజులు, అలవెన్సులు తీసుకోవాలి.

(j) సభ్యులు తీసుకొనే అలవెన్సులు కూడా సెక్షన్ 14 లోని సబ్ సెక్షన్ (7) ప్రకారమే వుండాలి.

(k) రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన సమన్వయ కమిటీ తన కార్య కలాపాల అమలుకు అవలంభించే విధానాలు సెక్షన్ 17 ప్రకారం వుండాలి.

(l) రాష్ట్ర సమన్వయ కమిటీ నిర్వహించే ఇతరపనులు సెక్షన్ 18 లోని సబ్ సెక్షన్ (2) క్లాజ్ -జి ప్రకారం వుండాలి.

(m) ఈ కమిటీ సభ్యుల అలవెన్సులు సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ 3 ప్రకారం వుండాలి.

(n) సమావేశాల సమయంలో ఉప కార్య నిర్వాహక కమిటీ తన కార్య కలాపాల అమలుకు అవలంభించే విధానాలు సెక్షన్ 21 ప్రకారం వుండాలి.

(o) ఈ కమిటీ సహాయకునిగా అందించే సహాయం, అనుసరించే విధానాలు సెక్షన్ 22లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వుండాలి.

(p) రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సహాయకారిగా వుండే వ్యక్తి సెక్షన్ 22 లోని సబ్ సెక్షన్ (33) ప్రకారం ఫీజులు, అలవెన్సులు తీసుకోవాలి.

(q) ప్రతి సంస్థకు చెందిన యాజమాని సమాచారం లేదా వివరాలను స్పెషల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలకు అందించాలి. సమాచారం లేదా వివరాలు సెక్షన్ 34 లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం సమర్పించాలి.

విధానం, నమూనా సెక్షన్ 37

(r) యాజమాని రికార్డులు నిర్వహించడానికి అవలంబించే విధానం, నమూనా సెక్షన్ 37
లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వుండాలి.
దరఖాస్తుదాఖలు చేసే విదానం, నమూనా సెక్షన్ 52 లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వుండాలి.

(s) తిరస్కరిస్తున్నట్లు ఉత్తర్వులు పంపడానికి అనుసరించే విధానం సెక్షన్ 52 లోని సబ్ సెక్షన్

(t) (2) ప్రకారం వుండాలి.
సెక్షన్ 52 లోని సబ్ సెక్షన్ (3) ప్రకారమే సదుపాయాలు లేదా ప్రమాణాలు వుండాలి.

(u) సెక్షన్ 52 లోని సబ్ సెక్షన్ (4) క్లాజు (a) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుంది.

(v) సెక్షన్ 52 లోని సబ్ సెక్షన్ (4) క్లాజు (c) ప్రకారం వున్న నిభందనలు, విధానం ప్రకారం

(w) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు అవుతుంది.
తీవ్రమైన వికలాంగతతో బాధపడే వికలాంగుల కోసం పనిచేసే సంస్థ నిర్వహణ, నిభందనలు

(x) సెక్షన్ 56 లోని సబ్ సెక్షన్ (3)కు అనుసరించి సంతృప్తికరంగా వుండాలి.
సెక్షన్ 57 లోని సబ్ సెక్షన్

(y) చీఫ్ కమీషనర్ జీతం అలవెన్సులు, ఇతర నియమనిభందనలు సెక్షన్ 57 లోని సబ్ సెక్షన్
(3) ప్రకారం వుండాలి.

(z) అదికారుల, ఉద్యోగుల జీతం, అలవెన్సులు ఇతర సర్వీసు నిభంధనలు సెక్షన్ 57 లోని సబ్
సెక్షన్ (6) ప్రకారం వుండాలి.

(z.a.) కేంద్ర ప్రభుత్వానికి చీఫ్ కమీషనర్ పంపవలసిన నివేదికల గడువు సెక్షన్ 58 లోని సబ్
సెక్షన్ (d) ప్రకారం వుండాలి.

(z.,b.) కమీషనర్ జీతం, అలవెన్సులు, ఇతర సర్వీసు నిబందనలు సెక్షన్ 60 లోని సబ్ సెక్షన్ (3)
ప్రకారం వుండాలి.

(z.c.) అధికారుల ఉద్యోగుల జీతం, అలవెన్సులు, ఇతర సర్వీసు నిబందనలు సెక్షన్ 60 లోని సబ్
సెక్షన్ (6) ప్రకారంవుండాలి.

(z.d.) రాష్ట్రప్రభుత్వానికి కషనర్లు పంపవలసిన నివేదికల గడువు సెక్షన్ 61 లోని సబ్ సెక్షన్
(d) ప్రకారం వుండాలి.

(z.e.) సెక్షన్ 64 లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వార్షిక నివేదిక తయారు చేయాలి.

(z.f.) సెక్షన్ 65 లోని సబ్ సెక్షన్ (1) పరిధిలో సూచించిన గడువు విధానంలో వార్షిక
నివేధిక తయారు చేయాలి.

(z.g.) అవసనమని నిర్దేశించిన ఇతర అంశాలు.

(3) సెక్షన్ 27,30,33,లోని సెక్షన్ 33, సెక్షన్ 47 లోని సెక్షన్ (2) ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీచేసే నోటిఫికేషన్లు, సబ్ సెక్షన్ (1) మరియు సబ్ సెక్షన్ (1) సెక్షన్ 42, సెక్షన్ 43, సెక్షన్ 67, సెక్షన్68, ప్రకారం రూపొందించే ప్రతి విధానాలు వీలున్నంత త్వరగా పార్లమెంటులోని ప్రతి సభ దృష్టికి తీసుకువెళ్ళాలి. 30 ప్రకారం తయారు చేసిన విధానాలు వీలున్నంత త్వరగా పార్లమెంటులోని ప్రతి సభ ముందుంచాలి. ఒక రోజులపాటు ఒక దఫాగా లేదా రెండు మూడు దఫాలుగా జరిగే నిర్దిష్ట సమయంలో సభ ముందుంచాలి. ఒక వేళ సభ ముందు పెట్టిన పార్లమెంటు సమావేశాల గడువు ముగిసిపోయే పక్షంలో, ఆ తరువాత జరిగే సమావేశంలో సభ దృష్టికి తీసుకెళ్ళాలి. పథకం లేదా నోటిఫికేషన్ లేదా నిబంధనలు సభల ముందుంచిన తర్వాతనే అమలు లోనికి వస్తాయి. గతంలోని నిభందన ప్రకారం, నోటిఫికేషన్ లేదా పథకం అమల్లో వున్న ఇలాంటి పద్దతిలోనే ఆ పథకాలు కూడా ఆమోదం పొందాలి.

(4) రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 33, సెక్షన్ 47లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం తయారు చేసిన ప్రతీ నోటిఫికేషన్ సెక్షన్ 27, సెక్షన్ 30, సెక్షన్ 38, లోని సబ్ సెక్షన్ (1) సెక్షన్ 43, సెక్షన్ 67, సెక్షన్ 68 మరియు సబ్ సెక్షన్ (1) ప్రకారం రూపొందించిన ప్రతీ నిభందన వీలున్నంత త్వరగా రాష్ట్రంలోని ఉభయ సభల ఆమోదం పొందాలి.

74. 1987, లీగల్ సర్వీస్ అథారిటీస్ చట్టం సెక్షన్ 12 లో క్లాజ్ (d) కి బదులుగా ఈ క్రింది క్లాజ్ ఉంచాలి. " వికలాంగత వ్యక్తుల (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యం) చట్టం 1995" సెక్షన్ 2 లోని క్లాజ్ (i) తో నిర్వచించిన విధంగా వైకల్యంకలిగిన వ్యక్తి.
1987, చట్టం 39 లో సవరణ.